


# ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

తెలుగు దినపత్రిక

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం, 06 జనవరి 2023 8 పేజీలు


## ప్రజా పాలనలో వచ్చిన ప్రతి దరఖాస్తులు పరిశీలించి ఆన్ లైన్ లో నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు




## ప్రతి దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 05,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వం కల్పించిన 5 గ్యారంటీల పథకాల కొరకు ప్రజలు చేసుకున్న దరఖాస్తుల వివరాలను నిర్ణీత గడువులోగా పూర్తి స్థాయిలో ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ తో కలిసి తహశిల్దార్లు, మున్సిపల్ వార్డు అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసే విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తరువాయి 2లో

## ప్రజా పాలన దరఖాస్తులను తప్పులు దొర్లకుండ ఆన్లైన్‌లో నమోదు చేయాలి.కలెక్టర్ రాహుల్ రాజ్



**ఆదిలాబాద్ జనవరి 05 సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలనలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు దొరలకుండా వెబ్ సైట్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్. అన్నారు. శుక్రవారం జడ్పి సమావేశ మందిరంలో కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రజాపాలన దరఖాస్తుల డాటా నమోదుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన దరఖాస్తులను సంబంధిత వెబ్ సైట్ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. రేపటితో ముగియనున్న ద్వారఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఇప్పటికే 95 శాతం పూర్తయ్యిందని, దరఖాస్తుల డేటా నమోదుని ఈనెల 17 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ధరణి, తదితర డేటాను ఎంట్రీ చేసిన అనుభవం ఉందని ఎలాంటి తప్పులు దొర్లకుండా నమోదు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. దరఖాస్తులు గల్లంతు కాకుండా పూర్తి జాగ్రత్త వహించి భద్రపరచాలని, నిర్లక్ష్యం వహిస్తే ఆపరేటర్ తో పాటు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ




డాటా ఆధారంగానే లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని, ఆధార్, రేషన్ కార్డు, సెల్ నంబర్లను పూర్తి జాగ్రత్తతో తప్పులు లేకుండా నమోదు చేయాలని అన్నారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ వినోద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డాటా ఎంట్రీ నమోదు ప్రక్రియను వివరించి ఆపరేటర్ల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్త, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జడ్పీ సీఈఓ గణపతి, మున్సిపల్ కమీషనర్ శైలజ, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వినియోగం ద్వారా సమృద్ధిగా పోషక విలువలు

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,జనవరి 05, సూర్య మేజర్ న్యూస్ :**

చిరుధాన్యాల వినియోగం ద్వారా శరీరానికి అవసరమైన పోషక విలువలు సమృద్ధిగా లభిస్తాయని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. దుర్గాభవాని స్వయం సహాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ షాపింగ్ సముదాయంలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ మిల్లెట్ ఫుడ్ చిరుధాన్యాల ఆరోగ్య ఆహర తయారీ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసార్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల ద్వారా 10 లక్షల 65 వేల రూపాయల వ్యయంతో తయారీ కేంద్రాన్ని ప్రారంభించడం, పోషక విలువలు



కలిగిన చిరుధాన్యాలతో లడ్డులు, కారం పొడులు, ఇతర తినుబండారాలు తయారు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ప్రజల జీవన విధానంలో అనేక మార్పులు వస్తున్నాయని, అనారోగ్య సమస్యలను అధిగమించి ఆరోగ్యంగా ఉండేందుకు ప్రజలు తాము తీసుకునే ఆహారంలో పోషక విలువలు ఉ ండేలా చూసుకోవాలని తెలిపారు. రాగులు, కొర్రలు, అండు కొర్రలు, జొన్నలు, అరికెలు, ఊదలు, సామలు, వరిగెలు, సజ్జలు, అవిసె గింజలు, పొట్టు మినుము, కందులు, పెసలు, శనిగెలు లాంటి చిరుధాన్యాలలో సమృద్ధిగా లభించే పోషక విలువలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, తద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తయారీ కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతో

మొదటి పేజీ తరువాయి....

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో వార్డుల వారిగా దరఖాస్తు సంఖ్య నమోదు చేసిన అనంతరం కులం, పుట్టిన తేదీ, ఆధార్కార్డు, రేషన్కార్డు, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా ఇతర వివరాలతో కూడిన ఆన్లైన్ ఫారంను ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తుఫారములో ఉన్న ప్రకారంగానే నమోదు చేయాలని తెలిపారు. అభయహస్తం గ్యారంటీ పథకాలు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతుభరోసా పథకాల సంబంధిత వివరాలు దరఖాస్తు ఫారములో నమోదు చేసిన విధంగానే ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని తెలిపారు. ఇంటి యజమానికి సంబంధించిన ఆధార్కార్డు, రేషన్కార్డు, మొబైల్ నంబరు అన్నీ తప్పనిసరిగా ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, ఈ క్రమంలో వచ్చే హెచ్చరికలు జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. అర్హత గల ప్రతి లబ్దిదారుడు గ్యారంటీ పథకాల లబ్ది పొందేలా ఒకటికి రెండు సార్లు సరి చూసుకోవాలని, దరఖాస్తు ఫారములను, జతపరిచిన నకలు ప్రతులను పరీక్షించాలని, దరఖాస్తులో పొందుపరిచిన ప్రతి సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆన్లైన్లో నమోదు చేసిన అనంతరం వచ్చే ఆన్లైన్ నంబర్ను సంబంధిత దరఖాస్తు ఫారముపై వ్రాయాలని, వివరాల నమోదు పూర్తి అయిన వెంటనే సంబంధిత దరఖాస్తుదారుడి మొబైల్ నంబర్కు సందేశం వెళుతుందని తెలిపారు. డాటా ఎంట్రీ చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేసి ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ల మొబైల్ నంబర్లతో ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం



జరుగుతుందని, ఆన్లైన్లో వివరాలు నమోదుకు సంబంధించిన సూచనలు, సలహాలు సమయానుగుణంగా అందించడం జరుగుతుందని, సందేహాలు నివృత్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 6 నుండి 17వ తేదీ లోగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల వివరాలు నమోదు చేసే సమయంలో వివరాలు నమోదు చేసే సంబంధిత డాటా ఎంట్రీ ఆపరేటర్ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, మండలాలలో అందుబాటులో ఉన్న వివిధ శాఖలకు చెందిన ఆపరేటర్ల వివరాలు సేకరించాలని, నమోదు కార్యక్రమానికి అనుగుణంగా ఆపరేటర్లకు విధులు కేటాయించాలని, కంప్యూటర్లు, ఇంటర్నెట్, విద్యుత్ సౌకర్యాలు కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గాల వారిగా ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని, పూర్తి వివరాలతో అప్డేట్ చేయబడి ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో వచ్చిన ప్రతి దరఖాస్తులు పరిశీలించి ఆన్ లైన్ లో నమోదు చేయాలి

## -జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న సభలలో వచ్చిన ప్రతి దరఖాస్తులు పరిశీలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయుట కొరకు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 28, 2023 నుండి ఈనెల ఆరవ తేదీ వరకు కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్లు పరిశీలించి దరఖాస్తులు



ఉన్న పూర్తి సమాచారాన్ని కచ్చితంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని, నమోదు చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నెంబర్లతో పాటు దరఖాస్తుదారుడు నింపిన సమాచారాన్ని మాత్రమే అప్ లోడ్ చేయాలని తెలిపారు. దరఖాస్తు వివరాలు ఆన్ లైన్ లో నమోదు పూర్తి అయిన తర్వాత సంబంధిత దరఖాస్తుదారుడి చరవాణికి సందేశం వెళుతుందని, ఈ నెల 6వ తేదీ నుండి 17వ తేదీ లోగా దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నియోజవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

## బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్

**నేరడిగొండ జనవరి 05 సూర్య మేజర్ న్యూస్.**

నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని తేజాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజా సమస్యలపై దృష్టి సారించింది ప్రజల వద్దకే పాలన సాగించాలని సూచించారు.బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి అభివృద్ధికి అధికారులు& ప్రజా ప్రతినిధులు





అందరూ కలసి కట్టుగా పనిచేసి మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి సంక్షేమం పాలన అందిద్దామని అన్నారు.నేను మీ అందరికీ ఎల్లవేళల అందుబాటులో ఉంటాను అని అన్నారు.అదేవిధంగా గ్రామంలో తేజాపూర్ నుండి నేరడిగొండ వెళ్ళే రోడ్డు 43 లక్షల వ్యయంతో నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు..ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**గుడిహత్నూర్. జనవరి 5 మేజర్ సూర్య న్యూస్**

యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఉట్నూర్ ఎక్స్ రోడ్ వద్ద మాన్కపూర్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కుమ్రం భీం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విచ్చేసి టాస్ వేసి బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభించారు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మేనేజ్మెంట్ సభ్యులు శాలువాతో సన్మానించారు మాట్లాడుతు క్రీడలతో మానసికోల్లాసం మెరుగు పడుతుంది క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇటువంటి టోర్నమెంట్ లు దోహద పడతాయని అన్నారు యువకులు క్రీడల్లో రాణిస్తూనే సమాజాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుమల గౌడ్, శైలేందర్ ,మాధవ్, సిద్ధార్థ, గౌస్ ప్రతాప్ సలీం ఖాన్ ప్రజాప్రతినిధులు,బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.



# ఘనంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి వీడ్కోలు కార్యక్రమం

- హెడ్ క్వార్టర్స్ నందు ప్రత్యేకంగా విధాయి పరేడ్ నిర్వహణ
- భావోద్వేదము నకు గురైన జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి
- గజమాలతో సత్కరించి, పోలీసు అధికారులు వాహనం లాగి వీడ్కోలు
- ఆదిలాబాద్ జిల్లా నుండి బదిలీపై వెళ్తున్న ఎస్పి డి ఉదయ్ కుమార్ రెడ్డి






**ఆదిలాబాద్,జనవరి05,సూర్య మేజర్ న్యూస్ :**
బదిలీలు సర్వసాధారణమని జిల్లా ఎస్పీడీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా హెడ్ కోటర్స్ నందు బదిలీ అయిన ఎస్ పి డి ఉదయ్ కుమార్ రెడ్డి గారికి విధాయి పరేడ్ నిర్వహించి పోలీసుల గౌరవ వందనాన్ని అందించి, గజమాలతో సత్కరించి, వాహనంలో ఎస్పీని హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు జిల్లా పోలీసు అధికారులందరూ సిబ్బందితో సహా ఏర్పాటు చేసిన తాడు ద్వారా లాగి సాధారణంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో చేసిన సేవలు మరువలేనివని, సిబ్బంది ని విడిపోవడం చాలా బాధాకరమని తెలియజేశారు. తన సర్వీసులో 20 సంవత్సరముల పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సేవలందించడం జరిగిందని సిబ్బంది యొక్క పనితీరు ద్వారా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎస్పీ స్థాయి వరకు ఎదగడం జరిగిందని తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా రెండు సంవత్సరం పాటు ప్రశాంతంగా కొనసాగడానికి జిల్లాలో పనిచేసిన ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది యొక్క సహకారమేనని సిబ్బంది యొక్క సేవలను కొనియాడారు. దీనికి ప్రతిఫలంగా దేశంలోనే అత్యంత సురక్షితమైన జిల్లాలలో ఆదిలాబాద్ జిల్లా ఐదవ స్థానాన్ని తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సంపాదించిందని గుర్తు చేశారు. సాధారణ ఎన్నికలను సైతం ఎలాంటి చిన్న ఆవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పూర్తి చేయడం విశేషమని తెలిపారు. ముఖ్యంగా డిపిఓ సిబ్బంది, సివిల్, ఏఆర్ పోలీసులు చేసిన విధులపై ప్రశంసలను తెలియజేస్తూ సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ సమయ్ జాన్ రావు, డీఎస్పీలు వి ఉమేందర్, సిహెచ్ శ్రీనివాస్ జి, పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, జిల్లా సిఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, డి సి ఆర్ బి , ఎన్ ఐ బి, స్పెషల్ బ్రాంచ్, ఐటి కోర్, ఫింగర్ప్రింట్, వింగ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి మాటతో బస్సు ట్రిప్పుల పెంపు



జడ్పిటిసి డిపో మేనేజర్ తో మాట్లాడుతున్న దృశ్యం

**తలమడుగు,జనవరి05,సూర్య మేజర్ న్యూస్**
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆరు గ్యారెంటీల్లో ఒకటైన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్న తలమడుగు మండల మండలానికి సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో మహిళలు ప్రయాణికులు అసంతృప్తిగా ఉన్నారని జడ్పిటిసి గోక గణేష్ రెడ్డికి తెలియగానే వెంటనే స్పందించి ఆదిలాబాద్ డిపో హౌసింగ్ మేనేజర్తో చరవాణిలో మాట్లాడి బస్సు ట్రిప్పులను పెంచాలని విజ్ఞప్తి చెయ్యాలని గురువారం కోరడంతో శుక్రవారం నుంచి తలమడుగు మండలానికి బస్సు ట్రిప్పులు పెంచడంతో తలమడుగు మండల వాసులు మహిళలు ప్రయాణికులు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కుంటాల,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**
కుంటాల మండలం ఓల గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ దేవాలయన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ వారు సాధారంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని,ప్రజలు సుఖ సంతోషాలతో విరాసిల్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభయ హస్తం కార్యక్రమాన్ని పరిశీలించిన ముధోల్ ఎమ్మెల్యే,

**తానూర్,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**
తానూర్ మండలం వడ్గవ్ గ్రామంలో జరుగుతున్న అభయ హస్తం-ప్రజాపాలన కార్యక్రమాన్ని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది కోసం జరుగుతున్న దరఖాస్తులలో ప్రజలకు ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు,బిజెపి నాయకులు,ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఇంద్రవెల్లి,జనవరి05,సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాకముందే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు వంద రోజుల్లో కచ్చితంగా అమలవుతాయని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలనలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని, అప్పుడే అభివృద్ధి చెందుతారని, దళారులను నమ్మి మోసపోకుండా ప్రతీ పేదవాడికి స్వయంగా ప్రభుత్వ పథకం అందించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వ మీ వద్దకు వచ్చి దరఖాస్తులను స్వీకరిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఎస్ఆర్ ప్రభుత్వం అప్పులు పాలు చేసిందని విమర్శించారు. ప్రజలకు సమస్యలు ఉంటే 24 గంటలు తన ఇంటి గది తలుపులు ఎప్పటికీ తెరిచి ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు, జెడ్పీటీసీ పుష్పలత, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారం, ఎంపీటీసీ మడావి భీంరావ్, సర్పంచ్ మెస్రం రేణుక నాగనాథ్, నాయకులు ఎండీ మసుద్, తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రచార వ్యయాల ముసాయిదా ధరల పట్టిక..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్ :**

రాబోవు పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోటీలో పాల్గొనే అభ్యర్థులు చేసే ప్రచార సంబంధిత వ్యయాల ముసాయిదా ధరల పట్టిక రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్నికల ఖర్చుల పరిశీలకులు హన్మంతరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, చెన్నూర్ ప్రత్యేక సబ్-కలెక్టర్ సిడాం దత్తుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా భారత ఎన్నికల సంఘం రాజకీయ పార్టీలు, అభ్యర్థుల కొరకు నిర్ధారించిన వ్యయ పరిమితికి లోబడి ఖర్చు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ప్రచారం కొరకు వినియోగించే వాహనాలు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, సభలు / సమావేశాలలో ఖర్చులు, మైకులు, పోస్టర్లు, ప్రకటనలు, జెండాలు, బ్యాడ్జీలు, అల్పాహారం, భోజనం, త్రాగునీరు ఇతరత్రా ప్రతి అంశానికి సంబంధించి ధరను నిర్ణయించి ముసాయిదా పట్టికను తయారు చేయడం జరిగిందని, ఈ పట్టికపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఫిబ్రవరి 8, 2024 వరకు నిర్వహించనున్న ఫోటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం- 2024 ను సమర్థవంతంగా నిర్వహించాలని, జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు. 1 నుండి 8 ఫారములు, ముసాయిదా జాబితా తయారుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఫిబ్రవరి 2, 2024న అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించి, 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొందాలని, 8వ తేదీన తుది జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే చర్యలు తీసుకోవాలని, దివ్యాంగులు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల వివరాలు జాబితాలో ఉండే విధంగా నిబంధనల మేరకు పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పనితీరును పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష బోధన వల్ల విద్యార్థుల అభ్యసనం మెరుగవుతుంది

**భైంసా,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయం,పులేనగర్ పాఠశాలలో పరిసరాల విజ్ఞానం అనే పాఠ్యాంశంలో భాగంగా శుక్రవారం ప్రీ ప్రైమరీ తరగతి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో వెజ్ బిర్యానీ చేసే విధానం,అందులో ఉపయోగించే కూరగాయలు,ఆకుకూరల పేర్లను



విద్యార్థులకు పరిచయం చేయిస్తూ ప్రత్యక్ష బోధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండెల దేవేందర్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు ప్రత్యక్ష బోధన విధానం వల్ల వారిలో అభ్యసన సామర్థ్యాలు మెరుగవతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ మీడియం ఇన్చార్జి ప్రిన్సిపాల్ సట్ల పోతన్న,పాఠశాల ఉపాధ్యాయులు సంగీత, పాఠశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో మున్నూరుకాపు వసతి గృహం,నిత్యాన్నధాన సత్రం స్థలం కొనుగోలుకు దాతల విరాళాలు

**కుబీర్,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి మాత మందిరం అతి సమీపంలో ముధోల్ తాలూకా మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో మున్నూరుకాపు వసతి గృహం,నిత్యాన్నదాన సత్రం కొరకు స్థలం కొనుగోలు చేశారు. ఇట్టి కొనుగోలుకు విరాళాల సేకరణ ముథోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్,ముధోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కుల పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం ముధోల్ నియోజకవర్గం కుబీర్ మండలం సాంగ్వి గ్రామ మున్నూరుకాపు సంఘం తరపున 55,000 రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు ముధోల్ తాలూకా అధ్యక్షులు రోళ్ళ రమేష్ మాట్లాడుతూ బాసరలో మున్నూరుకాపు వసతి గృహం,నిత్యాన్నదాన సత్రం స్థలం కొరకు విరాళాలు అందించి సంఘం అభివృద్ధికి సహాయపడుతున్న సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ తాలూకా మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులు చిమ్మన్ పోశెట్టి,పుప్పాల పీరాజీ,ఈర్ల హన్మాండ్లు,కుబీర్ మండల సంఘం అధ్యక్షులు సిద్ధంవార్ వివేకానంద్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ దాసరి రాందాస్,పార్డి(కె)



సంఘం అధ్యక్షులు ఎగ్గాపొల్ల సాయినాథ్,సాంగ్వి గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు బి.గంగాధర్,ఉపాధ్యక్షులు కె.రాములు, కోశాధికారి కత్తుర్ల సురేష్, సభ్యులు బి.రమేష్, జె.భోజెందర్,ఎల్.గంగాధర్,కారగిరి సాయన్న,కె. సాయినాథ్,బి.దేవన్న,మైస రాములు,బి.గంగాధర్,కె.భూమయ్య,చంద్రయ్య,పోశెట్టి తో పాటు సంఘం పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సి అండ్ ఎం డికి వినతి పత్రం అందజేత

**శ్రీరాంపూర్, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సి అండ్ ఎం డికి వినతి పత్రం అందజసారు. సింగరేణి సిఎండి బలరాం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణిలో హైపర్ కమిటీ వేతనాలను అమలు చేయాలని లేదా జీవో నెంబర్ 22ను వెంటనే అమలు చేయాలన్నారు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ ఆసుపత్రులలో వైద్య సౌకర్యం అందించాలని గతంలో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం బోనస్ పెంచాలని కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన లీవులు మరియు పండుగ సెలవులు కల్పించాలన్నారు దీనిపై సింగరేణి సిఎండి బలరాం గారు సానుకూలంగా స్పందించి వెంటనే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె వీరభద్రయ్య సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ అలీ రామగుండం రీజియన్ కార్యదర్శి బుర్ర తిరుపతి బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి క్రిస్టోఫర్ ఇల్లందు రీజియన్ కార్యదర్శి శంకర్ నాయకులు ఎర్రగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు పీఎం ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.అదనపు కలెక్టర్ శ్యామల దేవి



**ఆదిలాబాద్ జనవరి 05 సూర్య మేజర్ న్యూస్**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద అర్హులైన లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్లు ఉచితముగా అందించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో అర్హులైన తొమ్మిది మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉండి ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ లేని లబ్దిదారులకు ఈ పథకము కింద ఉచితముగా గ్యాస్ కనెక్షన్లు అందచేయబడుతుంది అన్నారు. అర్హులైన బిపిఎల్ కుటుంబాలు తమ దగ్గరలో ఉన్న గ్యాస్ ఏజెన్సీ లలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకమ క్రింద దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. ఆదిలాబాదు జిల్లా ప్రజలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు.

**భైంసా,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

ప్రమాదంలో ఒకరు గాయపడ్డ సంఘటన గురువారం జరిగింది.పోలీసువారు తెలిపిన వివరాల ప్రకారం బెల్ తరోడ గ్రామం నుండి బైంసా వైపు వస్తున్న సమయంలో మాంజ్రి గ్రామ సమీపంలో బైక్ అదుపుతప్పి కుబీర్ మండల కేంద్రానికి చెందిన మధుకు తీవ్ర గాయాలు కాగా,స్థానికులు 108 వాహనంలో భైంసా ఏరియా ఆసుపత్రికి ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## గ్రామోత్సవంగ అయోధ్య అక్షింతల పంపిణీ

**కడెం,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో అయోధ్య అక్షింతల శోభయాత్రను వైభవంగా జరిపారు. గ్రామంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం దగ్గర నుంచి సీతారాముల అక్షింతలను హనుమాన్ టెంపుల్ వరకు ఊరేగించగా మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. భక్తుల శ్రీరామ నామస్మరణంతో వీధులు మార్మోగాయి, అనంతరం అక్షింతలను హనుమాన్ టెంపుల్ వద్ద గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ జీవో ప్రకారమే సింగరేణి నర్సరీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**శ్రీరాంపూర్, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీవో ప్రకారమే వేతనాలు చెల్లించాలి అని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని సిఐటియు ఆఫీసులో శ్రీరాంపూర్, మందమర్రి, గోలేటి నర్సరీ కార్మికులు విస్తృతస్థాయి సమావేశంలో వేల్పుల కుమారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దూలం శ్రీనివాస్ ఎస్సి కేవస్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో పనిచేస్తున్న



కాంటాక్ట్ నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2022 సెప్టెంబర్‌లో జరిగిన 18 రోజుల సమ్మె సందర్భంగా చేసిన అగ్రిమెంటులో నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీవో ప్రకారం వేతనాలు,బోనస్ చెల్లిస్తామని సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో భాగంగా అగ్రిమెంట్ చేయడం జరిగింది. అగ్రిమెంట్ చేసి సంవత్సరం దాటిన ఇప్పటివరకు నర్సరీ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు బోనస్ చెల్లించడం లేదు. దీనివల్ల కార్మికులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు అని వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీవో ప్రకారం వేతనాలను, బోనస్ ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.లేకుంటే రాబోయే రోజుల్లో కార్మికులందరినీ ఐక్యం చేసి పోరాటానికి సైతం సిద్ధమైతావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ నర్సరీ అధ్యక్ష కార్యదర్శులు కట్ల కళా, మోతే సరోజన, మందమర్రి నర్సరీ అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మి, అత్తే కళావతి, గోలేటి నర్సరీ కార్యదర్శి శారద, కార్మికులు పాల్గొన్నారు.

## హనుమాన్ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ముధోల్, జనవరి5,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలంలోని ఓలా, లింబా (బి) గ్రామాల్లో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. ఓలా గ్రామంలోని హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయంలో హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లింబా (బి) గ్రామంలో అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమానికి మాజీ మంత్రి ,తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అమర్ సింగ్ తిలావత్ తో కలసి హాజరయ్యారు. ఎమ్మెల్యే, మాజీ మంత్రిని ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఇందులో భక్తులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు.

## కరెంట్ షాక్ తో మహిళ మృతి

**ముధోల్, జనవరి5 ,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండల కేంద్రంలో కరెంట్ షాక్ తో ఓ మహిళ మృతి చెందినట్లు ఎస్సై లోకం సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తానూర్ కు చెందిన పవార్ కేవల బాయి (35) శు క్రవారం గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలంలో బోరు మోటార్ సాయంతో సాగు నీరు అందించడానికి వెళ్ళింది. సాయంత్రం 6గంటల సమయంలో బోర్ మోటార్ బంద్ చేయడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త పవార్ గౌతం ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**ముధోల్, జనవరి5 ,సూర్య మేజర్ న్యూస్**

మద్యం సేవించి వాహనాలను నడిపినట్లయితే చర్యలు తీసుకుంటామని ముధోల్ ఎస్సై సాయి కిరణ్ అన్నారు. శుక్రవారం భైంసా- బాసర జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను ధరించాలన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం రాయితీ చలాన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతో వాహనదారులు తమ వాహనాల పైన ఉన్న జరిమానాలను చెల్లించి రాయితీ పొందాలన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తీసు కెళ్లరాదని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు శ్రీ నాగభూషణ పాఠశాల విద్యార్థులు

**బాసర, జనవరి5 ,సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా జూనియర్ జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలు ముధోల్ లోని రబింద్రా హై స్కూల్ లో పూర్తయ్యాయి. ఎంపికైన క్రీడాకారులు జనవరి 11నుండి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని 49వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ పోటీల్లో బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయం నుండి అరోటే మనోజ్ 10వ తరగతి (బాసర), మేశెట్టి సాక్షి 10వ తరగతి (టాక్లి), సిందే స్నేహ 8వ తరగతి (లాబ్ది) ఎంపిక కావడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జారికోటే బాబురావు, ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరుస్తూ ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు, పిఈటిలు నవీన్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ప్రైమరీ సబ్ హెల్త్ సెంటర్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**కుబీర్,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం పల్సి గ్రామంలో 20 లక్షల ఎన్ హెచ్ ఎం నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి ముధోల్ శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ భూమి పూజ చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడే పేద ప్రజలకు దూర భారం తగ్గించేందుకు ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు శు భసూచికమన్నారు.నాణ్యతతో రాజీ పడకుండా సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.ఇందులో ఆయా గ్రామాల బిజెపి నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు,ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సి అండ్ ఎండికి వినతి పత్రం అందజేత

**రామకృష్ణాపూర్, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి సంస్థ నూతన సి అండ్ ఎండిగా నియమించబడ్డ బలరాం నాయక్ కు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణిలో హైపర్ కమిటీ వేతనాలను అమలు చేయాలని లేదా జీవో నెంబర్ 22ను వెంటనే అమలు చేయాలన్నారు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ ఆసుపత్రులలో వైద్య సౌకర్యం అందించాలని గతంలో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం బోనస్ పెంచాలని కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన లీవులు, పండుగ సెలవులు కల్పించాలన్నారు దీనిపై సింగరేణి సి అండ్ ఎండి బలరాం సానుకూలంగా స్పందించి వెంటనే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె వీరభద్రయ్య, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, రామగుండం రీజియన్ కార్యదర్శి బుర్ర తిరుపతి, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి క్రిస్టోఫర్, ఇల్లందు రీజియన్ కార్యదర్శి శంకర్, నాయకులు ఎర్రగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావుకు వినతి

**నిర్మల్ 05 జనవరి, సూర్య మేజర్ న్యూస్**

నెలవారీ జీతం, పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావుకు మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులు విన్నవించారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలోని ఆయన నివాసంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. 120 కార్మికులకు పీఆర్సీ డబ్బులు రావడం లేదని, 8 నెలల నుంచి పీఫ్ జమ చేయడం లేదన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఇందులో భూమన్న, బాపూరావు ఉన్నారు.



## రోడ్డు సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కు వినతి

**వాంకిడి,జనవరి0, సూర్య మేజర్ న్యూస్:**

గోందాపూర్ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం ఎంపీపీ ముండే విమలబాయి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. నవేగాం. టోక్కిగూడ. ఉర్వేతగూడ. గోందాపూర్ గ్రామాలకు కానీసపు ఏళ్లుగా గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ను ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో గోందాపూర్ గ్రామ పటేల్ భీమ్. బీఆర్ఎస్ నాయకులు ముండే దీపక్ తదితరులు ఉన్నారు.



## పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

**నిర్మల్ ,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో పదవ తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి ఏ.రవీందర్ రెడ్డి అన్నారు. సోన్ మండలంలోని జాఫ్రాపుర్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు ఏ ఏ విషయాలలో వెనుకబడి ఉన్నారో ఉపాధ్యాయులు గుర్తించి అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.



# పట్టణ భక్తులకు అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట అక్షింతలు పంపిణీ






**రామకృష్ణాపూర్, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్టాపన అక్షింతలను రామకృష్ణాపూర్ లోని శ్రీ కోదండ రామాలయం ఆలయానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రాణ ప్రతిష్టాపన అక్షింతలకు ఆలయ ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సీతారామ చంద్ర మూర్తుల ఉత్సవ విగ్రహాలను రథంపై పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగిస్తూ అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన ప్రాణ ప్రతిష్టాపన అక్షింతలను భక్తులకు అందజేశారు. ఉత్సవవిగ్రహాల రథానికి మహిళలు మంగళ హారతులతో భారీ స్వాగతం పలుకుతూ టెంకాయలు కొట్టారు. రథం ముందు మహిళలు పెద్ద ఎత్తున కోలాటాలు ఆడారు. రథయాత్ర కొనసాగుతున్నసేపు "జైశ్రీరామ్ జై జై శ్రీరామ్" అంటూ పెద్ద ఎత్తున భక్తులు నినాదాలు చేస్తూ పట్టణంలో రథయాత్రను సాయంత్రం కొనసాగించారు. అయోధ్య రామ మందిరం విశిష్టత గురించి తెలిసే విధంగా భక్తులకు ఇంటింటా కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అంబా ప్రసాద్ మాట్లాడుతూ ఐదు వందల ఏళ్ల క్రితం అయోధ్యలో బాల శ్రీరాముడిని ప్రాణ ప్రతిష్టాపన చేసిన సమయంలో స్వామి వారి పాదాల వద్ద ఈ అక్షింతలను భద్రపరిచారని, అయోధ్య రాముడి పునర్నిర్మాణం చేపట్టిన తర్వాత ప్రాణ ప్రతిష్టాపన అక్షింతలు రామాలయం గుడికి అందించడం శుభ పరిణామమని, ఈ అక్షింతలకు ఎంతో పవిత్రత ఉందని, ఈ అక్షంతలు పొందడం వలన అనేక శుభాలు కలుగుతాయని శ్రీరామ చంద్రమూర్తుల ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉంటారని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు వేముల హరి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు చిలుముల కొమరయ్య, జాడి సతీష్, చిలుముల హరి, బూర్ల పవన్, పైడాకుల శ్రీనివాస్, సాయి మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా సామాజిక అవగాహన సదస్సు

**నిర్మల్ ,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు సామాజిక స్పృహ చాలా అవసరమని మరియు వాటిలోని విషయాలను విద్యార్థులకు సమగ్రంగా తెలియజేయడం ద్వారా విషయాలలో పట్టు సాధిస్తారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక ఆదర్శనగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా వివిధ సామాజిక కార్యక్రమాల అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుండే పలు అంశాలను తెలియపర్చాలని ,వాటిలో పట్టు సాధించే విధంగా ప్రోత్సాహాన్ని అందించి ముందంజలో ఉండాలని కోరారు. విద్యార్థులకు అన్ని విషయాల పట్ల ప్రత్యేకంగా సమాజంలో అవలంభిస్తున్న పలు విధానాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించి వాటిలో పట్టును సాధించే విధంగా ప్రేరేపించాలని వివిధ విషయాల సంభందిత ఉపాధ్యాయులకు చెప్పారు. నేడు పాఠశాలలో విద్యార్థులకు సాంఘీక శాస్త్రంలోని ,సామాన్య శాస్త్రంలోని విషయాలను విశ్లేషాత్మకంగా తెలియపర్చడంలో చాలా సృజనాత్మకంగా ఉండాలని కోరారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు కొనసాగి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ ప్రదేశాలకు సైతం తీసుకవెళ్తు వారిలో నూతన ఉత్సాహాన్ని నింపడమే కాకుండా వివిధ ప్రతిభ ఆధారిత పరిక్షల్లో సైతం ఘన విజయం సాధించడమే కాకుండా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. నేడు పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల కూరగాయలు, జంతువులు, పూలు, పౌష్టికకరమైన ఆహారం మరియు సమీవ ప్రదేశాల గురించి అవగాహన కలిగించడం జరిగిందని చెప్పారు. వేడుకలలో భాగంగా పాఠశాలను వివిధ రకాల వస్తువులతో చాలా అందంగా అలంకరించారు మరియు విద్యార్థులు ప్రదర్శించి వివిధ నృత్యాలు చాలా ఆకర్షించాయి. సుమారు 150 మంది విద్యార్థులు వివిధ ఆకృతులతో విచ్చేసి పండుగ వాతవర్ణాన్ని రెట్టింపు చేయడమే కాకుండా వస్తువుల పట్ల చాలా విన్నృత సమాచారాన్ని అందజేసి సామాజిక స్పృహకు వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం, 06 జనవరి 2024

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూచిపూడి కళావైభవంలో అలరించిన ఆరాధ్య




**మందమర్రి టౌన్, 5 జనవరి, సూర్య మేజర్ న్యూస్.**

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కై భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి కళా వైభవంలో మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని సునార్కర్ ఆరాధ్య వీక్షకులను తన నృత్యంతో ఆకట్టుకుంది. శుక్రవారం పట్టణంలోని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ మాట్లాడుతూ కూచిపూడి కళా వైభవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క లు హాజరయ్యారని తెలిపారు. ఇట్టి ప్రదర్శనలో పాఠశాల విద్యార్థిని సునార్కర్ ఆరాధ్య ప్రదర్శన ఇవ్వడం సంతోషంగా ఉందని, ఆరాధ్య భవిష్యత్తులో నిర్వహించూ సాంస్కృతిక కార్యక్రమాలకు తమ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆరాధ్యను పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం ఎం రాజు, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పట్టణ పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రైమరీ ఇంచార్జ్ సునీత, డీన్ ఎర్ర సంపత్, అర్చన, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీజే సీజ్, యజమానిపై కేసు నమోదు..ఎస్సై చంద్ర కుమార్

**మందమర్రి టౌన్, 5 జనవరి, సూర్య మేజర్ న్యూస్.**



డీజేలపై నిషేధ ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికినీ పెళ్లి భరాత్ లో డిజె సౌండ్స్ ఉపయోగించి న్యూసెన్స్ క్రియేట్ చేసిన డీజేను సీజ్ చేసి, యజమానిపై కేసు నమోదు చేశామని ఎస్సై చంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజేలపై నిషేధ ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికినీ గురువారం రాత్రి సమయంలో మార్కెట్ ఏరియాలో పెళ్లి భరాత్ లో డీజే నడుపుతూ న్యూసెన్స్ చేస్తున్నారన్న సమాచారంతో అక్కడికి వెళ్ళిన బ్లూ కోల్ట్ కానిస్టేబుల్స్ తో దురుసుగా ప్రవర్తించిన డీజే ఓనర్ మహమ్మద్ సల్మాన్ అలియాస్ చోటు పై మందమర్రి ఎస్సై చంద్రకుమార్ కేసు నమోదు చేసి డీజే ను సీజ్ చేశామని తెలిపారు. డిజే సౌండ్స్ వాడటం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులకు గుండెకి సంబందించిన జబ్బులు గల వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున చదువుకునే పిల్లలకి కూడా ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నందున ఎవరూ కూడా డీజే సౌండ్స్ వినియోగించరాదని, ఎవరైనా నిషేధాజ్ఞలు ఉల్లంఘించి బహిరంగ ప్రదేశంలో ముఖ్యంగా వివాహ భరాత్ లలో డీజే సౌండ్స్ వాడినట్లయితే డీజే యజమానులతో పాటు నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేయబడతాయని ఎస్సై చంద్ర కుమార్ హెచ్చరించారు.

## ఆర్టీసీ ఉద్యోగుల వనభోజనాలు

**నిర్మల్ (జనవరి 5, 2024) సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ ఉద్యోగుల మానసికోల్లాసం కోసం వనభోజనాల కార్యక్రమం చేపట్టినట్లు డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం వన భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణలో ఒత్తిడి ఎదుర్కొనే ఉద్యోగులకు మానసికోల్లాసం కలిగించాలని వనభోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




## అభయ హస్తం పథకం ద్వారా లబ్ధిదారుల దరఖాస్తుల స్వీకరణ




**రామకృష్ణాపూర్, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం 05వ వార్డు అమరవాది సెంటర్ వద్ద కౌన్సిలర్ జిలకర మహేష్. వార్డు ఆఫీసర్ నవీన్.ఆర్పి రాజేశ్వరి.ఆశ వర్కర్ గౌరమ్మ అభయ హస్తం పథకం లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరిగింది. దరఖాస్తు స్వీకరించుటకు రేపు చివరి తేదీ అనగా 2024 జనవరి 6 సాయంత్రం 6 గంటల వరకు స్వీకరించబడును. కావున ఇంకెవరైనా దరఖాస్తుదారులు ఉన్నట్టయితే రేపు సాయంత్రంలోపు తెచ్చి ఇవ్వగలరని వార్డ్ కౌన్సిలర్ జిలకర మహేష్ పేర్కొన్నారు.

## ఉత్తమ దంపతులుగా ఎన్నికైన ఉప్పులేటి గోపిక నరేష్



**మందమర్రి టౌన్, 5 జనవరి, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన ఉప్పులేటి నరేష్ గోపికలు ఉత్తమ దంపతులుగా ఎన్నికయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టీజీపీఏ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన ఉత్తమ దంపతులుగా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పులేటి నరేష్, రాష్ట్ర మహిళా కో కన్వీనర్ ఉప్పులేటి గోపికలను టిజిపిఏ వ్యవస్థాపక అధ్యక్షులు మోత్కూరి యాదయ్య, గౌరవ అధ్యక్షులు జాన్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దారా మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్, విస్డం ఫండ్ రాష్ట్ర కన్వీనర్ కన్నూరి శ్రీ శైలం, సెక్యూరిటీ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ దాసారపు సదానందం, రాష్ట్ర మహిళా కన్వీనర్ వర్కల విజయ కుమారి ల చేతుల మీదుగా అవార్డుతో పాటు ఘన సన్మానం ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీడి వెంకటస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు సంగపట్ల మల్లేష్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు చిలుముల సంజీవ్, ప్రధాన కార్యదర్శి కేవిల్ మూర్తి, రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు కొండి సత్యం, అవునూరి అంజయ్య, కోటగిరి ఎల్లయ్య, సహాయ కార్యదర్శి నేరెళ్ల లక్ష్మణ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంజాయిల గంగాధర్ టేకుమల్ల ఆనంద్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలను అర్హులందరు సద్వినియోగ పరచుకోవాలి...మున్సిపల్ కమిషనర్ గాదే రాజు

**మందమర్రి టౌన్, 5 జనవరి, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు గడువులోగా ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోవాలని మందమరి మున్సిపల్ కమిషనర్ గాదే రాజు కోరారు. శుక్రవారం మందమర్రి మున్సిపాలిటీలోని 20, 21 వార్డు రామన్ కాలనీ, శివాలయం ఏరియాలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలో స్థానికుల నుంచి దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. అర్హులందరికి గ్యారంటీ పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు.





## సింగరేణి సిఎండి బలరాంతో సమావేశమైన శైలేంద్ర సత్యనారాయణ

**మందమర్రి టౌన్, 5 జనవరి, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సంస్థ నూతన చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సిఎండిగా బాధ్యతలు చేపట్టిన ఎన్ బలరాం నాయక్ ను శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ సమావేశమయ్యారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సిఎండి బలరాం నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏరియాలో గత సంవత్సరం నుండి ఓసీలలో పని చేసే కొంతమంది కార్మికులకు ఇంటి అద్దె (హెచ్ఆర్ఏ) చెల్లించడం లేదని, వెంటనే హెచ్ఆర్ఏ చెల్లించేలాగా చూడాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన సిఎండి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు.

## 71 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఎమ్మార్వో సదానందం 71 మంది లబ్ధిదారులకు కల్యాణ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మండల ప్రజలకు నన్ను గెలిపించినందుకు వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు దస్నాపూర్ లో ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించారు. నీల్వాయి లోఎమ్మెల్యే గడ్డం వినోద్ కుసన్మాన కార్యక్రమం నీల్వాయిలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వేమనపల్లి జెడ్పిటిసి సంతోష్ స్వర్ణలత శాలువ పూలమాలతో సన్మాన కార్యక్రమం చేపట్టారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు



గ్రామపంచాయతీ కార్యదర్శులుఉపాధి హామీ సిబ్బంది గ్రామాలకు చెందిన కార్యకర్తలు పూలమాలతో సన్మాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి నారాయణ పోటీ మండలానికి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాబీర్ సాగర సంగం కుబుడే వెంకటేశం గ్రామ సర్పంచులు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ఎసిపి సదయ్య

**బెల్లంపల్లి జనవరి 5 సూర్య మేజర్ న్యూస్**

యువత మత్తు పదార్థాలకు లోనై తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య సూచించారు. శుక్రవారం బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో యువతకు నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా



మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమకు తెలియజేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఈనెల 23న అరుణాచలంకు ఆర్టీసీ బస్సు

**నిర్మల్ ,జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 23న నిర్మల్ నుంచి అరుణాచలం గిరి ప్రదక్షణకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు వేయనున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ బస్ డిపో నుండి భక్తుల కోసం ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కాణిపాకం వెల్లూరు అరుణాచలం జోగులాంబ ప్రాంతాలను దర్శించుకోవచ్చని తెలిపారు ఒకరికి రూ 4800 టికెట్ ధర ఉంటుందని 9492767879 నెం కు సంప్రదించాలని తెలిపారు.





## ఆర్టీసీని ప్రతి ఒక్కరూ ఆదరించాలి

**నిర్మల్ ,జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీని ఆదరించాలని డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్ డిపోలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నిర్మల్ డిపోకు మూడు రాజధాని ఒక సూపర్ లగ్జరీ బస్సును ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు ఆర్టీసీని ఆదరిస్తున్నారని, అందులో భాగంగా డిపోకు మరో 25 పల్లె వెలుగు బస్సులు అవసరం ఉందని ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు.

## ప్రతి ఇంటికి రాములోరి అక్షింతలు

**మందమర్రి టౌన్, 5 జనవరి, సూర్య మేజర్ న్యూస్.**



అయోధ్యలో జనవరి 22న శ్రీ రామ మందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట నిర్వహించడంతో హిందువుల శతాబ్దాల కల సహకారం అవుతుందని, ప్రతి ఇంటికి రాములోరి అక్షింతలు పంపిణీ చేయడం జరుగుతుందని శ్రీరామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ సభ్యులు తెలిపారు. శుక్రవారం పట్టణంలో విస్తృత జల సంపత్ అభియాన్ పేరిట ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షింతల కలశంతో పట్టణంలో శోభయాత్ర నిర్వహించారు. పట్టణంలోని పాల చెట్టు పంచముఖి హనుమాన్ దేవస్థానం నుండి ప్రధాన వీధుల గుండా మార్కెట్ లోని వెంకటేశ్వర దేవస్థానం వరకు శోభయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా శోభయాత్రకు పట్టణంలోని మహిళలు మంగళహారతులతో, కోలాటాలతో, భజన సంకీర్తనలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు, పురోహితులు అనంత చారి, కృష్ణ కాంత్ ఆచార్యులు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలకు అయోధ్య రాముని పూజిత అక్షింతలు చేరుతాయని, తలంబ్రాలు ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు ఆలయ విశిష్టత తెలిపే ఆహ్వాన పత్రం, అయోధ్య పూజిత అక్షింతలను, చిత్రపటాన్ని, కరపత్రాన్ని తీసుకొని, ప్రతి ఒక్కరు ఇంట్లో ఉంచుకొని అయోధ్య శ్రీరామచంద్రుడు ఆహ్వానాన్ని స్వీకరించి, జనవరి 22వ తేదీన అయోధ్య దీపావళి ప్రతి ఒక్కరు వైభవంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అయోధ్యలో జనవరి 22న జరిగే బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవంన ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రతి దేవాలయాల కేంద్రంగా శ్రీరామ నామ జప భజనలు, సంకీర్తనలు, సత్సంగాలు, హోమాలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా అదే రోజు సాయంత్రం ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించి, ప్రతి దేవాలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించి, దేవాలయ కేంద్రంగా గ్రామాలలో, నగరాలలో, పట్టణాలలో వాడవాడలా శోభయాత్ర నిర్వహించి అయోధ్య దీపావళిని జరుపుకోవాలని కోరారు. హిందువులందరు అక్షింతల పంపిణీలో పాల్గొనాలని, అదే విధంగా జనవరి 22న తమ ఇండ్ల ముందు దీపాలు వెలిగించి, తలపై కొన్ని అక్షింతలు వేసుకోవాలని సూచించారు. విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ కార్యకర్తలు, హిందూ ధార్మిక సంఘాల సమన్వయంతో సాగుతున్న మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ ఆధ్వర్యంలో బాల సంస్కార కేంద్రం ఏర్పాటు

**భైంసా,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్ర నిలయం పులేనగర్ భైంసా పాఠశాల ఆధ్వర్యంలో దేగాం గ్రామంలో చిన్నారుల్లో నైతిక,ఆధ్యాత్మిక,దేశభక్తి మంచి సంస్కారాలు నిర్మాణం చేయుటకై బాలసంసార కేంద్రాన్ని గ్రామ పెద్దల సహకారంతొ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరస్వతీ శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు బి. దేవేందర్,ఇంగ్లీష్ మీడియం అకాడమిక్ ఇంచార్జ్ సట్ల పోతన్న,సట్ల పోతన్న సిఆర్పి, కామోల్ లక్ష్మణ్,లింగం,చిన్నారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

